జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శనివారం | 17 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 10



## నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించాలి

తిరుపతి రవీందర్



చౌటుప్పల్ ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గత తొమ్మిదేళ్లుగా కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులో ప్రాధన్యత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఓబిసి కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు తిరుపతి రవీందర్ అన్నారు. శుక్రవారం గాంధీ భావన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీప దాస్ మున్షి ని కలిసి తిరుపతి రవీందర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత్ జూడయాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# వార్డుల్లో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి

### మున్సిపాలిటీల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు





సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో వచ్చే వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.శుక్రవారం మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత ఇంజనీర్లతో నీటి ఎద్దడి నివారణకు చేపట్టవలసిన చర్యలపై కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా గత కొన్ని నెలలుగా వర్ష భావ పరిస్థితులు నెలకొని ఉన్నందున వచ్చే వేసవి దృష్ట్యా పట్టణాల్లో నీటి ఎద్దడి నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించారు.మున్సిపాలిటీలలో గల కొన్ని వార్డులలో ఇప్పటికే నీటి ఎద్దడి ఉందని సత్వరమే పరిష్కరించాలని సూచించారు.పట్టణాల్లో నీటిని పొదుపుగా వాడుకొనేల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మున్సిపాలిటీలలో సంపులు చేపట్టి నీటి నిల్వలు చేయాలని అలాగే పెద్ద బావులను గుర్తించి నీటిని వినియోగించుకోవాలని సూచించారు.ఎక్కడైనా నీటి ఇబ్బందులు ఉంటే ఆయా మున్సిపాలిటీల కమిషనర్లను బాధ్యులను ..మిగతా 2లో

## ఉచిత విద్యుత్ స్కీమ్‌పై ప్రభుత్వం కీలక ప్రకటన

నిడమనూరు, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి ):అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీముల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్‌గా ఫోకస్ పెట్టింది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు 100 రోజుల డెడ్ లైన్ దగ్గరపడుతుండటంతో స్కీమ్‌ల ఇంప్లిమెంటేషన్‌పై వేగం పెంచింది. ఇప్పటి ఆరు గ్యారెంటీల్లో భాగమైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ లిమిట్ రూ.10 లక్షలకు పెంచిన సర్కార్.. 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్, మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలపై అమలుపై కసరత్తు మొదలుపెట్టింది.ఇందులో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ స్కీమ్‌పై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహజ్యోతి స్కీమ్‌లో భాగమైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు ఆధార్ కార్డు తప్పని సరిగా ఉండాలని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు గృహజ్యోతి లబ్ధిదారులకు ఆధార్ తప్పని సరి చేస్తూ ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. తనిఖీ వేళ అధికారులకు దరఖాస్తుదారులు ఆధార్ కార్డ్ తప్పని సరిగా చూపించాలని ఉత్వర్వుల్లో పేర్కొంది. ఆధార్ కార్డు లేని వారు వెంటనే ఆధార్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

# మోదీ గద్దె దిగేంత వరకు పోరాటం విశ్రమించేది లేదు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):కార్మిక కర్షక సంఘాల సమ్మె సంధర్బంగా ఎస్ కె ఎస్, కార్మిక సంఘాల నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి,నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజేపి ప్రభుత్యం కేంద్రం లో అధికారము లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల లను కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేసింది.పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడు లను తెచిందన్నారు.వ్యవసాయ నల్ల ..మిగతా 2లో



## మిర్యాలగూడ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రాజు





2



## వార్డుల్లో నిరంతరం

# పర్యవేక్షణ చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి...

చేస్తామని సూచించారు.ముఖ్యానంగా మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాల్లో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా చూడాలని ఆదేశించారు.రైతుల మంచి నీటి బోర్ బావులను కూడా వినియోగించుకోవాలని అన్నారు.ఇప్పటికే సూర్యాపేటకు 22 ఎం.ఎల్.డి,కోదాడకు 10 ఎం.ఎల్.డి,తిరుమల గిరికి 3 ఎం.ఎల్.డి.,హుజూర్ నగర్ కు 4 ఎంఎల్.డి అలాగే నేరేడు చర్ల కు 1.5 ఎం.ఎల్.డి. త్రాగునీటి ని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఈ.ఈ మిషన్ భగీరథ గ్రిడ్ అరుణాకర్ రెడ్డి, ఇంట్రా శ్రీనివాస రావు, ఈ.ఈ పబ్లిక్ హెల్త్ సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్లు సూర్యాపేట శ్రీనివాస్, హుజూర్ నగర్ శ్రీనివాస్ రెడ్డి,కోదాడ రామదేవి,తిరుమలగిరి రామ దుర్గ రెడ్డి,నేరేడు చర్ల అశోక్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోదీ గద్దె దిగేంత వరకు పోరాటం విశ్రమించేది లేదు



మొదటి పేజీ తరువాయి...

చట్టాలు తెచ్చి కంపెనీ వ్యవసాయానికి ఎర్ర కార్పెట్ వేసిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకింగ్,ఇన్స్ రెన్స్, రైల్వే,విమానయాన,అడవులు,గ్యాస్,పెట్రోలియం,లాంటి సంస్థలను ప్రయివేట్ సంస్థలకు అమ్మిందన్నారు.మోదీ అధికారము లోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేస్తూ మనువాధ సిందాంతాన్ని తెస్తున్నాడనీ వారు ఆరోపించారు.2024లో తిరిగి బిజేపి అధికారము లోకి వస్తే దేశం లో మత ప్రాతిపదికన పాలన చేసి దేశాన్ని హిందూ రాజ్యాంగ,పాసిస్టు పరి పాలన చేస్తాడని వారు ఆన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో వందలాది మంది మున్సిపల్,అంగని వాడి,మధ్యాహ్న భోజన కార్మికులు,పెయింటర్ వర్కర్స్,హమాలీ,భవన నిర్మాణ కార్మికులు,గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొనీ ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగా సీఐటీయూ కార్యాలయం ముందు భారీ సభ నిర్వహించారు.ఈ సంధర్భంగా సూర్యాపేట నియోజక వర్గంలో లో ఉన్న అంగని వాడి,ఆయా లు అన్ని సెక్టార్ లనుండి బి ఆర్ టి యు సంఘాన్ని కి రాజీనామ చేసి సీఐటీయూ లో చేరడం జరిగిందీ.ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అద్యక్షుడు ఎం రాంబాబు, శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, కె వి పీస్ జిల్లా కార్యదర్శి కోట గోపీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకటరెడ్డి, ఎల్గురి గోవింద్ సాయి కుమార్, యాతకుల వెంకన్న , దశరథ, శివ, అంగాని వాడి టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు బో భాస్కరమ్మ, గుండగానీ సుజాతా, తంతేనపల్లి సుజాతా,జ్యోతి, అనితా, దనియాకులా శ్రీను, ఎరుకల వెంకన్న,యేసు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్,జె నర్సింహా రావు జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి,పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న,రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పకొట్టాలి

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

**ఎస్ కె ఎం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా**





మిర్యాలగూడ, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దేశవ్యాప్త గ్రామీణ సమ్మె లో భాగంగా మిర్యాలగూడలో సుందరయ్య పార్క్ నుండి రాజీవ్ చౌకు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడని ఆరోపించారు ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటుకు దార దత్త%శీ% చేసి ఆ సంస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు.ఆదానీ, అంబానీ లకే ప్రజల సంపదను అప్పజెప్పి దేశాన్ని అప్పుల పాలు చేశారన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రైవేట్ శక్తులకు అప్ప చెప్పాలని కుట్రలో భాగంగా కొత్త వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు.

వెంటనే ఆ చట్టాలను రద్దుచేసి రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆ ఉద్యమంలో చనిపోయినరైతులకుటుంబాలకుఅధికారంఇచ్చిఆదుకోవాలని అన్నారు. కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఒకేసారి రుణమాఫీ చేయాలని 60 ఏళ్లు పైబడిన రైతులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నాలుగు కొత్త చట్టాలను తీసుకొస్తున్నారని వాటిని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరిచి 14 నిత్యవసర వస్తువులు అందించాలని ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, తిరుపతి రామ్మూర్తి భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయా కార్మిక సంఘాల నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఎండి చాంద్ పాషా ఎండి సయ్యద్, బొందు పార్వతీ, జూలకంటి మల్లీశ్వరి, రషీదా, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, రామచంద్ర, చౌగానీ వెంకన్న, అంజిబాబు, రవి నాయక్, వలపట్ల వెంకన్న, ఎర్రభూతు పద్మ, ఎస్కే షమీం, బైరెడ్డి రాణి, కరిమున్నిసా బేగం, తదితరులు పాల్గొన్నారు.



# రథసప్తమి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు



మఠంపల్లి ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి : రథ సప్తమి సందర్భముగా మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి మహా క్షేత్రం లో దేవాలయం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు తూమాటి శ్రీనివాసాచార్యులు రామాచార్యులు ఫణి భూచనాచార్యులు పద్మనాభచార్యులు బద్రీనాథ్ చార్యులు లక్ష్మీనరసింహ మూర్తి ఆంజనేయ చార్యులు వారిచే శాస్త్రోత్తముగా శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించబడినవి తదనంతరం శ్రీ స్వామి వారిని మట్టపల్లి మాడవీధుల్లో 7 వాహనములపై (చేసావాహనం సింహవాసం వాహనం గజవాహనం హనుమత్ వాహనం గరుడ వాహనం అశ్వవాహనం రథం) విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త లు ఛైర్మన్ చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ భక్తులు సిబ్బంది పాల్గొన్నారు



# మిర్యాలగూడ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ డిఎస్పీగా కె. రాజశేఖర్ రాజు శుక్రవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఎసిపి గా పని చేస్తున్న ఆయన బదిలీలల్లో భాగంగా మిర్యాలగూడకు వచ్చారు. గతంలో ఇక్కడ డిఎస్పీగా పనిచేసిన వెంకటగిరి హైదరాబాద్ సిసిఎస్ డిఎస్పీగా బదిలీపై వెళ్లారు. శుక్రవారం వెంకటగిరి కొత్తగా డిఎస్పీగా వచ్చిన రాజశేఖర్ రాజుకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇస్తామని,సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శాంతిభద్రతలు , దొంగ తనాల నివారణలో ప్రజల సహకారం అవసరమన్నారు. ఆయనకు ఒన్ టౌన్,టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు పి. నాగ దుర్గాప్రసాద్, పి.నాగార్జున,కె.వీరబాబు, ఎస్ఐలు సాదరంగా స్వాగతం పలికి, అభినందనలు తెలిపారు.

# రణ ఘోర ధ్వనులకు చెక్

**సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం.**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి): సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో అధిక శబ్దాలు చేస్తూ వాహనాలకు అధిక శబ్దం వచ్చేటటువంటి సైలెన్సర్ ఆల్టరేషన్ చేయించుకొని పట్టణ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నటువంటి వాహనాలపై దృష్టి పెట్టారు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం.కొత్త బస్టాండ్ సమీపంలోని అధిక శబ్దం చేస్తూ వెళుతున్న బుల్లెట్ వాహనాన్ని ఆదినంలోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు.పట్టణంలోని విద్యాసంస్థలు అధికంగా ఉన్నటువంటి 60 ఫీట్ రోడ్ లో ఆకతాయిలు ఇలాంటి వాహనాలతో బెంబేలు ఎత్తిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరికలు జారీ చేశారు.వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

# 53 బైక్‌ల స్వాదీనం

కోదాడ రూరల్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ) కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్. రాము, పట్టణ. రంజిత్ రెడ్డి ఆద్వర్యం లో కోదాడ పట్టణ పోలీసు సిబ్బంది తో కలసి కోదాడ టౌన్ నందు నెంబర్ ప్లేట్ లేని బైక్ లు మరియూ సైలెన్సర్ ను మార్పు చేసి విచ్చలవిడిగా తిరుగుతున్న బైక్ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 53 బైక్‌లను స్వాదీనం చేసుకొని వాటి డాక్యుమెంట్స్ తనిఖీ చేసి చలానాలు విదించనైనది. కోదాడ టౌన్ యువకులకు సూచన ఏమంటే నెంబర్ ప్లేట్ లేని వాహనాలు మరియూ సైలెన్సర్‌ను మార్పు చేసి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్య తీసుకొనబడును అని సూచించనైనది.



# దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దాం

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బా రామచంద్రయ్య అధ్యక్షతన ధర్నా**



పెద్దవూర ఫిబ్రవరి16( ప్రజా జ్యోతి )మండల కేంద్రంలో దేశవ్యాప్త కార్మికుల కర్షకుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పిఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అధ్యక్షతన ధర్నా నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండ్రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ కార్మిక కర్షకుల వ్యతిరేక విధానాలకు చట్టాలను తీసుకొచ్చి రైతులు కార్మికుల నడ్డి విరిచారు తప్ప వారి సమస్యలను పరిష్కారం చేయలేదు భారత్ వెలిగిపోతుంది విశ్వగురు అచ్చేదిన్ ఆయేగా ఆత్మ నిర్వర్భారత్ మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి వరగలేదు బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చారు నేడు ఉద్యోగ కల్పన లేదు నిరుద్యోగం గత 50 సంవత్సరాలు గరిష్ట స్థాయికి చేరింది ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుంది వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాంతం వాటాలను తెగ నమ్ముతున్నది నేషనల్ మ్యానిటైజేషన్ పైపులైన్ ఎన్ఎంపీ పాలసీ మౌలిక వసతులను లీజు పేరుతో ప్రవేశికరిస్తున్నది ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్ పెన్షన్ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది సింగరేణిలోని నాలుగు బొగ్గు గనులను ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడింది ప్రజా వ్యతిరేక విధానాల చట్టాలను వెనక్కి తీసుకోకపోతే ప్రజా పోరాటాల తోటి ప్రతిఘటిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే బషీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చింది కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది సమ్మెహకులను కాలరాస్తున్నది పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను తిరిగి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెస్తున్నది కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీ గురి చేస్తున్నది వేతనం నెలకు 26 వేల రూపాయల నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించటం లేదు కోట్లాదిమంది కార్మికులకు వర్తించే ఈపీఎస్ పెన్షన్ నెలకు పదివేల రూపాయలు పెంపు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ ఓపిఎస్ ను పునరుద్ధరణను వ్యతిరేకిస్తున్నది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిదవ పే కమిషన్ను నియమించకుండా జాప్యం చేస్తున్నది ఇప్పటికైనా కార్మికుల వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోకపోతే ప్రజా పోరాటాలతో కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ జిల్లా నాయకులు మంగారెడ్డి,డివైఎఫ్ఐ మండల కన్వీనర్ తరి రామకృష్ణ,కెవిపిఎస్ జిల్లా నాయకులు దోరేపల్లి మల్లయ్య,ఎలక్ట్రిషన్ మండల నాయకులు దేశ నాయక్ జిపి మండల నాయకురాలు వూర యాదమ్మ, సైదమ్మ,పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కబడ్డీ పోటీలకు ఎంపికైన యాదాద్రి బాల బాలికల జట్టు

**సూర్యాపేటకు బయలుదేరిన యాదాద్రి జట్టు సభ్యులు.**



ఆలేరు, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): ఈనెల 11న ఆలేరు పట్టణంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన బాల బాలికల జట్టు ఈనెల 16 నుండి 19 వరకు సూర్యాపేట జిల్లా చింతలపాలెం లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యారని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బుర్ర మహేందర్ విలేకరులకు తెలిపారు. శుక్రవారం ఆలేరు బస్టాండ్ లో క్రీడాకారులకు వీడ్కోలు సందర్భంగా క్రీడాభిమాని రేగు బాల నరసయ్య క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేయగా, బుర్ర మహేందర్ రవాణా చార్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే లోకేష్, కాసుల భాస్కర్, అసోసియేషన్ కోశాధికారి గంధమాల కుమార్, సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్, అచ్చిన సురేందర్, మంగళగిరి నరేష్, యాట సందీప్ తదితరులున్నారు.

## ఫోర్జరీ సంతకం కేసు మాజీ ఉపసర్పంచ్ సంజీవ మెడకు..

**డబ్బులు తీసుకొని ఫోర్జరీ ధ్రువీకరణ పత్రం ఇచ్చాడు...**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏపూరి శివయ్య...**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ సంతకం ఫోర్జరీ కేసు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఉప్పరగోని సంజీవ మెడకు చుట్టుకొంటున్నట్లు తెలుస్తుంది. పంచాయతీ కార్యదర్శి పేరుతో తప్పుడు ఇంటి స్థల ధ్రువీకరణ పత్రం పొందిన ఏపూరి శివయ్య శుక్రవారం మాజీ ఉపసర్పంచ్ సంజీవ పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనకు గ్రామంలోని ఉమ్మడి ఆస్తిలో వాటాగా రావలసిన భూమి ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కార్యదర్శిని ఆశ్రయించాన న్నారు. అతను కాదనడంతో ఉప సర్పంచ్ గా ఉన్న ఉప్పరగోని సంజీవ తాను కార్యదర్శి తో మాట్లాడి ధ్రువీకరణ పత్రం ఇప్పిస్తానని తెలిపాడన్నారు. తనకు చదువు రాదని తన వద్ద డబ్బులు తీసుకొని ఫోర్జరీ సంతకం చేసిన పత్రాన్ని ఇప్పించాడన్నారు.




ఈ విషయం తాను చౌటుప్పల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు వెళ్లిన తర్వాత ఫోర్జరీ ధ్రువపత్రమని రిజిస్ట్రార్ చెప్పడంతో తెలిసిందన్నారు. తనకు తప్పుడు దృవపత్రం, గ్రామపంచాయతీ లో దొంగిలించిన పన్ను రసీదు ను ఇప్పించిన మాజీ ఉపసర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని ఏపూరి శివయ్య పోలీసులను కోరారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో ఇలాంటి తప్పుడు పత్రాలతో పలు అక్రమాలు జరిగినట్లు వాటి అన్నింటిపై విచారణ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



## శ్రీ బసవ లింగేశ్వర స్వామి చైర్మన్గా ఏనుగు మైపాల్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని అతి ప్రాచీన దేవాలయం శ్రీ బసవ లింగేశ్వర స్వామి నూతన ఆలయ కమిటీని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన జిల్లా కోఆర్డినేటర్ గునిగంటి రమేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్గా ఏనుగు మైపాల్ రెడ్డి ధర్మ కర్తలుగా వనం లక్ష్మణ్ కర్నాటి పురుషోత్తం సిద్ధగొని మహేష్ గౌడ్ కప్పల ప్రేమ్ కుమార్ గౌడ్ కొండమడుగు చంద్రయ్య మద్ది మధుసూదన్ రెడ్డి జింకల స్వరూప ఒంటెద్దు యాదయ్య అర్వపల్లి శేఖర్ యాదవ్ నోముల యాదిరెడ్డి మైల శ్రీను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు శశికళ మచ్చ శేఖర్ రావుల జంగయ్య నార్ల కంటి రాంరెడ్డి ఇటమోని నరేందర్ సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి రావుల అనిల్ గూడూరు అంజిరెడ్డి బండారు శేఖర్ రెడ్డి ఇటమోని నరసింహ బోయపల్లి మల్లారెడ్డి ఏనుగు కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోదాడలో గ్రామీణ భారత్ బంద్ సక్సెస్

**సార్వత్రిక సమ్మెకు కదం తొక్కిన కార్మిక సంఘాలు**

**కేంద్రం మెడలు కార్మిక కర్షకులకు న్యాయం చేస్తాం**

**ప్రధాని మోడీ తక్షణమే రాజీనామా చేయాలి.. అఖిలపక్ష నాయకుల డిమాండ్**

కోదాడ టౌన్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి : ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెడలు వంచి కార్మిక కర్షక హక్కులను సాధిస్తామని కోదాడ అఖిలపక్షం నాయకులు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో సార్వత్రిక సమ్మె లో భాగంగా గ్రామీణ భారత్ బంద్ చేపట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు, ఐఎన్టీయూసీల ఆధ్వర్యంలో కోదాడ సిపిఐ కార్యాలయం నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు వందలాది మంది కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ లో ఐక్య కార్మిక, రైతు సంఘాల నాయకులు వక్కవంతుల కోటేశ్వరరావు బుర్రి శ్రీరాములు, దొడ్డా వెంకటయ్య పారసీతయ్య షేక్ లతీఫ్ లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన చేపడుతున్న సమభవిష్యత్ లో మరెన్నో పోరాటాల కు నాంది పలుకాలన్నారు. రైతు కూలీల కోసం స్వామినాథ కమిటీ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 తగకుండా ఇవ్వాలని అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని, ధరల పెరుగుదలను నియంత్రణించాలన్నారు. ప్రధాని మోడీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా కోదాడ లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు బంద్ చేయించారు.ఆర్టీసీ బస్సు లు నిలిపివేశారు.

## యూటీఎఫ్ జిల్లాస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి



యాదాద్రి(వలిగొండ)ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి న్యూస్): ఈనెల 18న ఆత్మకూర్ (యం) మండల కేంద్రంలోని అమరజీవి కామ్రేడ్ రచ్చ దయానంద్ ప్రాంగణంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు కట్ట రమేష్ ఒక ప్రకటనలో కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతారని,ఈ సమావేశంలో విద్యా విద్యారంగ సమస్యల పైన ప్రభుత్వ విధానాల పైన చర్చ నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించబడుతుందని,ఈ సమావేశానికి జిల్లాలోని ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని ఆయన కోరారు.



## చింతపల్లి ఎంపిడీఓగా సి.సుజాత

చింతపల్లి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సి. సుజాత బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా సిరిగాపూర్ మండలం నుండి ఇక్కడికి బదిలీ కాగా చింతపల్లిలో పనిచేసిన ఎంపీడీవో ఖమ్మం జిల్లా బోనకల్ కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో సుజాత ను మండల పరిషత్ కార్యాలయం పనిచేసే సిబ్బంది తో పాటు ఏఈ జీవన్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు

### టిఎస్పిఎస్సి బోర్డు నెంబర్ మర్యాదపూర్వకంగా కలిసిన మునగాల యువకులు

మునగాల ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): టీఎస్పీఎస్సీ బోర్డు మెంబర్గా నియమితులైన పాల్వాయి రజని కుమారి మునగాల మండల కేంద్రానికి చెందిన యువకులు శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. జీవో 46



గురించి చర్చించటం జరిగింది. ఆమె మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో నెంబర్ 46 గురించి త్వరలోనే మంచి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మీసేవ శర్మ,సిరికొండ సతీష్,సిరి కొండ అజయ్, లొడంగి గోపి, పాల బిందెల నవీన్, బత్తిని తరుణ్,పసుపులేటి సందీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై,ఎంపిడిఓలను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి(వలిగొండ)ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి న్యూస్): మండల పరిధిలోని వెల్వర్తి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కలుకూరి రాములు ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా వలిగొండ ఎస్సైగా భాధ్యతలు స్వీకరించిన డి మహేందర్ లాల్,ఎంపిడిఓ డి జితేందర్ రెడ్డి లను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ చెవ్వ వెంకటేశం దేవాలయ కమిటీ చైర్మన్ నానామాల ఉప్పలయ్య బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నాగిల్ల యాదగిరి విద్యా కమిటీ చైర్మన్ కడవేరి యాదగిరి యూత్ అధ్యక్షులు మల్లం నరేష్,బుడిగే కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.





# కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు మానుకొని వారి డిమాండ్లను వెంటనే పరిష్కారించాలి

యాదాద్రి(వలిగొండ)ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి న్యూస్): దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని వారి డిమాండ్ల సాధన కోసం దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న వారి పోరాటాన్ని అనుచాలని చూసే ప్రభుత్వ విధానం మానుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.శుక్రవారం కార్మిక,రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త గ్రామీణ బంధు సమ్మెకు సిపిఎం,సిపిఐ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ,ౖ రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికులకు యూనియన్ పెట్టుకోకుండా హక్కులు అవకాశాలు లేకుండా కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని అన్నారు.వెంటనే కార్మిక చట్టాల ఉల్లంఘనను మానుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా దేశంలో ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని ఆహార పంటలకు కనీస మద్దతు ధరను వెంటనే





నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఒకవైపు ఎమ్మెస్ స్వామినాథన్‌కు భారతరత్న అవార్డు ఇస్తూనే ఆయన చేసిన సిఫారసులను అమలు చేయకుండా మరోరకంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు.2021లో ఢిల్లీ కేంద్రంగా నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి అమరులైన 700 మంది రైతాంగ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ పోరాటం సందర్భంగా రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని 2021 లో విడుదల చేసిన 5 జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలుపరచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 25 లక్షల మందిగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర నాయకులు పైళ్ల గణపతి రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం లు అధ్యక్షత వహించగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సుక్క రామచంద్రం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు,బొడిగే సుదర్శన్, సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, ఎల్లంకి మహేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహా,మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కూర శ్రీనివాస్,చీర్క శ్రీశైలం రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి సింగారపు వెంకటేశం,మాజీ మండల కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి,టౌన్ అధ్యక్షుడు మల్గ కుమార్,కార్యదర్శి పోలేపాక శంకర్, మండల నాయకులు అరూరు నర్సింహా, మాసంపల్లి శ్రీనివాస్,చేగూరి నాగేష్,బోయ యాదయ్య,చలి చీమల కృష్ణ, సిపిఎం,సిపిఐ నాయకులు పలుసం స్వామి సుద్దాల సాయికుమార్,కొమ్ము స్వామి,పలుసం లింగం,ఎర్ర నరసింహ,రెపక ముత్యాలు,బంధారపు దనుంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## హక్కుల రక్షణకై ఐక్యంగా పోరాడుదాం

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): సమస్యల పరిష్కారం హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు కర్షకులు ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గ్రామీణ భారత్ బంద్ సమ్మెలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సిఐటియు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఏఐటియుసి, ఐఎన్ టియుసి ఆద్వర్యంలో రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ్మా మాట్లాడుతూ భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళల పైన దాడులు అరికట్టి సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని అందరికీ గృహ వసతి కల్పించి ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇంటి నిర్మాణానికి సహకారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు ఐఎన్ టీయూసి బ్లాక్ అధ్యక్షులు కుక్క దానయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డేపల్లి యాదగిరి, ప్రజా సంఘాల నాయకులు నాయకులు చీరాల పెద్ద నరసింహ, జంగమ్మ, వసంత, పారిజాత, కవిత, బాలయ్య, వెంకటేష్, సత్తయ్య గట్టు వెంకటేష్ నరసింహ, బాలరాజు, చాంద్, పాషా, బాబు, కుక్క నరేష్, కొండమడుగు సత్తయ్య, నరసింహ, బసవయ్య జంగయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలకు నీటిని అందించాలి



మునగాల ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): మునగాల మండలం బరాకతి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో హరితహరంలో భాగంగా నాటిన మొక్కలకు నీటిని అందించాలని మాజీ వార్డు సభ్యుడు మొలుగూరి నాగరాజు అన్నారు. మండలంలోని బరాఖతుగూడెం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నాటిన మొక్కలకు గత కొద్ది రోజులుగా నీటిని అందించకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయని అన్నారు. అలాగే ఇటీవల సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో ప్రత్యేకాధికారులుగా ఎంపికైన నాటి నుండి వార్డు లోని చెత్తను తరలించడం లేదని దీంతో దుర్గంధం వెదజల్లు తోందని అన్నారు. వెంటనే చెత్త ను తరలించాలని, మొక్కలకు నీటిని అందించాలని కోరారు.



## మోడీ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ధర్నా

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను కొట్టాలని బిజెపి వ్యతిరేక పక్షాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం దేశవ్యాప్త కార్మిక సమ్మె లో పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో సిఐటియుసి, ఐఎన్ టియుసి, ఏఐటీయూసీ ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తులకు చేస్తూ కంపెనీలకు దోచిపెడుతున్నాడనీ విమర్శించారు. మణిపూర్‌లో మంటలు చెలరేగుతున్న మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని చేయబడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం కోసం రామ మందిర నాటకం ఆడుతున్నాడనీ దుయ్యబట్టారు. మోడీ మళ్ళీ గెలిస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని హెచ్చరించారు. ప్రజలంతా ఆ ప్రమాదంగా ఉండి బిజెపిని ఓడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కోదాడ లోనీ ఆర్జే అపార్ట్మెంట్‌లో ఘనంగా రథ సప్తమి వేడుకలు

కోదాడ టౌన్ ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి ) కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల ఆర్జె అపార్ట్మెంట్లో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సూర్య భగవానుని జన్మదినం సందర్భంగా కోదాడ పట్టణంలోని ఆర్జే అపార్ట్మెంట్ లో రథసప్తమి వేడుకలు మహిళలు అపార్ట్మెంట్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అపార్ట్మెంట్ ఆవరణలో బోనంలో పాలు పొంగించి ప్రత్యేక పూజలు చేశారు. మాఘ సప్తమి నుంచి రానున్న ఆరు మాసాలు ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణిస్తారని ,జీవరాసులు సుభిక్షంగా మనుగడ సాగించాలని సూర్య భగవానుడిని పూజించారు. లోకంలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జే అపార్ట్మెంట్ అధ్యక్షులు నాగేశ్వరరావు ,కోశాధికారి నాగరాజు ,చలిగంటి లక్ష్మణరావు, పద్మ ,లక్ష్మి, రామ తులసి, వినీత, కళ్యాణి ,వెంకటలక్ష్మి, అపార్ట్మెంట్ మహిళలు పాల్గొన్నారు.



# కార్మిక హక్కులు కాలారాస్తే సహించేది లేదు

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్గ మట్టిపల్లి సైదులు.....**







మోతె ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి ): కార్మిక హక్కులను కాలరాస్తే సాహించేది లేదు అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో గ్రామీణ భారత్ బంద్ లో బాగంగా సమ్మె కు మద్దతు గా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీలకు అప్పగించి లూటీ చేశరని మండి పడ్డారు .దేశంలో ఆదాని, అంబానీల గుత్తాధిపత్యం పెరగడానికి,ఆర్థిక,సామాజిక అసమానతలు పెరగడానికి కారణం మోడీ ప్రభుత్వం మేనని చెప్పారు. దేశ జనాభా 142 కోట్లు ఉంటే దేశం అప్పు 165 లక్షల కోట్లకు చేరుకుందని ఈ తొమ్మిదేళ్ల కాలంలో 110 లక్షల కోట్లు అప్పు పెరిగిందని ఇంత ధనాన్ని ఏమి చేశారని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులు, కార్మికులు, శ్రామికులు, పేద ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ లకు మేలు చేసే విధానాలను అమలు చేశారని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడమే తన పనిగా పెట్టుకుని ఆచరించాడని అన్నారు. పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు,కనీస వేతనాలు దిగజారడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల పెంచకుండా జీవన ప్రమాణాలు ఎలా మెరుగుపడతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మూడోదఫా అధికారంలోకి రావడానికి అయోధ్యలో శ్రీరాముని పేరుతో కుట్ర పన్నుతున్నారని దీనిని ప్రజలు అర్థం చేసుకొని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి వారిని పర్మినెంట్ చేయాలని,హమాలీ,ఆటో మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను ,కేజీబీవీ, మోడల్ స్కూల్స్ తదితర సంస్థల్లో పని చేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు అంబేద్కర్ విగ్రహం నుంచి యం పి డి ఓ ఆపీసు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సి ఐ టి యు తెలంగాణ రైతు సంఘం అఖిల భారత రైతు కూలి సంఘం అధ్వర్యంలో ప్రతినిధులు పాల్గొన్నారు సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, సిఐటియు సీనియర్ నాయకులు గుంట గాని ఏసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులుకోట మధుసూదన్ రెడ్డి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులుచిట్యాల రవిచంద్ర,మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేష్,భవన నిర్మాణ కార్మిక సంఘంమండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, సిఐటియు సీనియర్ నాయకులు నార్ల రంగయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గండ మళ్ళ రాంబాబు దోసపాటి శ్రీను, రైతు కూలి సంఘం మండల నాయకులు ముత్తయ్య, లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య, ఐద్వా మండల నాయకురాలుఅండం వెంకటమ్మ, కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు సోమ గాని మల్లయ్య, నాయకులు పొడపంగి లక్ష్మీనారాయణ, జలగం తిరుపతయ్య, తుమ్మ కొమ్మ అక్కులు, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

---

## కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా

# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు



**జాతీయ రహదారిపై ర్యాలీలు నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు.**

ఆలేరు, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మనసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం ఆలేరు పట్టణంలో కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆలేరు పట్టణంలోని దుర్గమ్మ దేవాలయం నుండి రైల్వే గేట్ వరకు కార్మిక సంఘాల నాయకులు ప్రదర్శన గా వెళ్లి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక మతత విధానాల ఫలితంగా ప్రజల ఆదాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోయిందని అన్నారు. ఆక్స్ ఫామ్ నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్రరేఖకు దీవెన తగ్గిపోతున్నారని, 2024 పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం గతంలో ఎత్తివేసిన రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. రైతాంగ పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చిందని, అక్రమ కేసులను ఉపసంహరించుకుంటానని మాట ఇచ్చి తప్పిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, రైతుల ఆందోళన సందర్భంగా చనిపోయిన 50 మంది రైతు కుటుంబాలకు పరిహారము ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు. రైతుల నాయకుల పై అక్రమ కేసులు బనాయించి గేర్లలో పెడుతున్నారని అన్నారు. శాస్త్రీయంగా నిర్ణయించిన కనీస మద్దతు ధరల కంటే తక్కువగా అమ్మడం వల్ల రైతులు 4 లక్షల కోట్ల రూపాయలు నష్టపోతున్నారని, నేటికీ పంటల ప్రణాళిక లేకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పులు తీరక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసి చట్టం చేయాలని అన్నారు. పేద మధ్యతరగతి రైతులు అందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏళ్లు పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు, పెన్షన్ 10000 రూపాయలు చెల్లించాలని, లేబర్ కోర్టులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరించాలని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని , ఉద్యోగులకు పాత పెన్షన్, 2006 అటవీ చప్పుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అటవీ సంరక్షణ నిబంధనలను ఉపసంహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, రైతు సంఘం నాయకుడు కొల్లూరు రాజయ్య, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు రాచకొండ సీత, 5వ మహిళా సంఘం స్థానిక మహిళా రాష్ట్ర కమిటీ నాయకులు బోడా బాగ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం ఏ ఇక్బాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య, ఐఎఫ్టియు అధ్యక్షులు పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, అఖిల భారత రైతు సంఘం నాయకుడు ఐక్కిరి సహదేవ్, రైతు కూలి సంఘం నాయకుడు సుంచు దేవయ్య, సిఐటియు మండల నాయకుడు సంగి రాజు, రైతు సంఘం నాయకుడు ఘనగాని మల్లేశం, అంజిబాబు, గొట్టిపాముల శ్రీను, వడ్డేమాన్ బాలరాజు, దండు నాగరాజు, బండ శ్రీను, అంగన్వాడి నాయకురాలురు పద్మ, మంజుల, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పుట్టల రత్నం, చిలుకు యాదగిరి, బండ శ్రీను, బొమ్మకంటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పట్టణంలోని పలు వాణిజ్య, వ్యాపార సంస్థలు సమ్మెకు మద్దతుగా స్వచ్ఛందంగా మూసివేశారు.

---

## ఎమ్మెల్యే ఆదేశాలతో చాక్లెట్ ప్యాకెట్ల పంపిణీ

మునగాల ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మునగాల మండల పరిధిలోగల అన్ని అంగన్వాడీ సెంటర్లకు ప్రతి ఒక్క పిల్లవాడికి ఒక చాక్లెట్ ప్యాకెట్ పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య , ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ,%జణూూ% ,అంగన్వాడి సూపర్వైజర్లు



మరియు అంగన్వాడీ టీచర్లు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఆలేరు మున్సిపల్ కమిషనర్‌గా లక్ష్మి

**గత కమిషనర్ చక్రపానినీ సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య**

ఆలేరు, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): ఆలేరు మున్సిపల్ నూతన కమిషనర్ గా కే లక్ష్మి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పార్లమెంటు ఎన్నికలలో భాగంగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన కమిషనర్ చక్రపాణి బదిలీ కాగా ఆయన స్థానంలో కే లక్ష్మి నియామకమయ్యారు. ఈ సందర్భంగా



నూతన కమిషనర్ లక్ష్మికి ఆహ్వానం పలికిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్లు స్వాగతం పలుకగా చక్రపానికి శాలువాగట్టి వీడ్కోలు పలికారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

**నాంపల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత**

నాంపల్లి,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి):దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె కార్యక్రమం పురస్కరించుకొని నాంపల్లి మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు మరియు వెల్పర్స్ స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సముతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనిస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అంగన్వాడి బిల్డింగ్స్ ,సొంత భవనాలు నిర్మించాలని ఖాళీగా ఉన్న ఏ.డబ్ల్యు.టి.ఎస్ ఏ.డబ్ల్యు.హెచ్.ఎస్ పోస్టులను భర్తీ చేయాలని సీనియార్టీ ప్రకారం సూపర్వైజర్ ప్రమోషన్ ఇవ్వాలని సకాలంలో మాకు రావలసిన టీ.ఏ.డీ.ఏ లు సమ్మె కాలంలో ఆగిపోయిన వేతనం వెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రా%శీ%ట్లిటి, గ్యాస్ మరియు కూరగాయల బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సుమతమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శాంత కుమారి ప్రసన్నలత, శాంత కుమారి, సరస్వతి, కవిత, ధనలక్ష్మి, నవనీత,అరుంధతి, నీలమ్మ, పద్మ, లలిత, జయమ్మ , భాగ్యమ్మ, నాగమణి, ఉమాదేవి, విజయ, యాదమ్మ ,భాగ్యమ్మ, స్వరాజ్యం, బుచ్చమ్మ యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు



మునుగోడు ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): నూతన ఎంపీడీవో గా సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నుండి బదిలీ అయి మునుగోడు మండల ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన కే పూజ.

## బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

**బొంత సుధాకర్**



రాజాపేట ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) : సుమారుగా 10 సంవత్సరాలు నుంచి బీసీల పట్ల చిన్న చూపు చూస్తూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం బీసీ సంక్షేమ కోసం బడ్జెట్లోనిధులు కేటాయించలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం అభినందనీయమని రాజపేట మండల ఓబిసి సెల్ అధ్యక్షులు బొంత సుధాకర్ అన్నారు. శుక్రవారం ఆయన రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 70 రోజుల్లోనే బీసీ సంక్షేమానికి బడ్జెట్లో పెద్ద పీట వేస్తూ, బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅధ్యక్షతన బీసీ కుల గణన చేయాలని ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా ఆమోదం తెలిపినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆర్థిక శాఖ మంత్రికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## చల్లూరు యాదాద్రి మేడారం జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల

రాజాపేట ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) : రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామంలో జరిగే యాదాద్రి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్స్ ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు యాదాద్రి మేడారం కమిటీ సభ్యులు మరియు బేగంపేట ,గౌరాయపల్లి, రఘునాథపురం గ్రామాల గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి 24 తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే జాతరకు హాజరుకావాలని బీర్ల ఐలయ్యను నిర్వాహకులు కోరారు.



# కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బందు



మునగాల, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు బందు నిర్వహించడం జరిగింది.స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడి 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలని.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించే.4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. కనీస వేతనం రూ 26,000 /-లు మరియు పెన్షన్10,000 /-లు అందరికీ చెల్లించాలి.అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి ఉపాధి చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 పెంచాలి రోజుకు రూ 800/-లు కనీస వేతన ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న అన్ని వేతనాలు చెల్లించి.జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలి.ప్రజా పంపిణీ వ్యవస్థ( టిడిఎస్ )విస్తరించాలి 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలి. ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బందు లో వివిధ కార్మిక సంఘాల నాయకులు రైతు సంఘంజిల్లా ఉపాధ్యక్షులు దేవర వెంకటరెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సిహెచ్ సీతారాములు, ఏఐటిసి, రాఘవరెడ్డి జిల్లా నాయకులు సి ఐ టి యు బచ్చలకూర స్వరాజ్యం, ఐ ఎన్ టి యు సి మండల నాయకులు కాసర్ల వెంకట్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కృష్ణారెడ్డి,షేక్ సైదా, భవన నిర్మాణ సంఘం నాయకులు షేక్ దస్తగిరి, అల్లి నాగరాజు, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోల ఆంజనేయులు, హమాలీ సంఘం జిల్లా నాయకులు అనంతుల మైసయ్య, సాలయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బందారు గురవమ్మ, నాగార్జున,ధార రవి, ఆశా వర్కర్ల సంఘం నాయకురాలు వాణి, రమణ, మధ్యాహ్న భోజనం వర్కర్స్ నాయకురాలు మంగమ్మ, ధనమ్మ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ కే జానీ,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వినోద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జి శివ, వివిధ ప్రజా సంఘాల నాయకులు స్టాలిన్ రెడ్డి, విజయలక్ష్మి, జక్కుల వీరశేఖర్, కిన్నెర ఎంకన్న, ఇంకా తదితరులు పాల్గొన్నారు.



## పుట్టగూడెం తండాలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

రాజపేట, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని పుట్టగూడెం తండా సేవాలాల్ గుట్టపైన సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ, జయంతి శుక్రవారం ఘనంగా నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టగూడెం గ్రామం అంతా కలసి సంతోషంగా సాంప్రదాయ దుస్తులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు బిందెలతో వేప కొమ్మలతో వచ్చి సెవాలాల్ మహారాజ్ ఆరాధ్య దేవత అయిన మేరమ్మ యడి కి జలాబిషేకం అనంతరం సంత్ సేవాలాల్ మహారాజు కి భోగ్ భండార్ చెయడం జరిగింది. అనంతరం సెవలాల్ యొక్క జీవిత చరిత్ర గురించి 18వ శతాబ్దం లో గిరిజనుల కోసం చేసిన పోరాటం గురించి స్మరించుకుంటు తండా వాసులు ఘనంగ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్ ,తహసీల్ దార్ దామొదర్ ,ఎస్. ఐ సుధాకర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రామ చంద్ర రెడ్డి, ఎంపీఓ దినకర్, ప్రజాప్రతినిధులు గ్రామ పెద్ద మనషి లచ్చ నాయక్, విఠల్ నాయక్, రాములు నాయక్, రాంజీ నాయక్, దేవుల నాయక్, లక్ష్మణ్ నాయక్, మాన్య నాయక్ , మంచా నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు, అనంతరం రాజాపేట లో ప్రధాన వీధుల గుండా సంతు సేవాలాల్ చిత్రపటంతో భారీ ప్రదర్శన ఊరేగింపు నిర్వహించారు. పాటలు పాడుతూ సంతు సేవాలాల్ గొప్పతనాన్ని వివరిస్తూ సాంప్రదాయ దుస్తులతో నృత్యాలు చేస్తూ పుట్టగూడెం గ్రామం అంతా పాల్గొన్నారు.

## మార్కండేయ శివాలయంలో కల్యాణోత్సవం వేడుకలు

**పలువురు దాతలు ఆలయ అభివృద్ధికై విరాళాలు**



నాంపల్లి,ఫిబ్రవరి,16(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని భక్త మార్కండేయ శివాలయంలో భావన ఋషి మహర్షి, భద్రావతి కళ్యాణోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుని ఆశీర్వాదం పొందారు. శివాలయం అభివృద్ధి డ్రిల్స్, కలర్స్ కు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి 5లక్షలు, శివాలయంలో పార్కింగ్ ,టైల్స్ కి రూ.5లక్షలు, ఏలే శ్రీనివాసులు తండ్రి రామకోటయ్య (రిటైర్ టీచర్) రూ .5లక్షలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యా సాగర్ పార్కింగ్ టైల్స్ కి రూ.2లక్షలు, ఉప్పల సత్యనారాయణ శివాలయం తోరణాలు, ఇత్తడి సామాను కు రూ.65వేలు, వీరమళ్ళ లవయ్య శివాలయం మెయిన్ గేట్ కు రూ.30వేలు శివాలయ అభివృద్ధికై విరాళాలు అందజేశారు. శివాలయం సన్నిధిలో భక్తులకు గుర్రం బిక్షమయ్య అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోట రఘు నందన్, వైస్ చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, గోలి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గుర్రం గణేష్, కర్నాటి నాగరాజు,నక్క చంద్ర శేఖర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేశారు.



# 2071.74 లక్షలతో పోచంపల్లి మున్సిపల్ బడ్జెట్



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి కమీషనర్ కె.వీరా రెడ్డి ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక బడ్జెట్ సమావేశము నిర్వహించారు. 2024-25 అంచనా ఆధాయము 2071.74 లక్షలు అంచనా వ్యయము 2060.58 లక్షలుగా నిర్ణయించారు. అందులో ప్రభుత్వ మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనములకు 170.00 లక్షలు పారిశుద్య నిర్వహణకు 36.10 లక్షలు గ్రీన్ బడ్జెట్ 29.54 లక్షలు నీటి సరఫరా నిర్వహణ, రోడ్లు మరియు డ్రైనేజి నిర్వహణకు 59.50 లక్షలు అంచనా వేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి కౌన్సిలర్లు కొంగరి కృష్ణ కర్నాటి రవీందర్ గుండు మదు సామల మల్లారెడ్డి మోటే రజిత రాజు దేవరాయ కుమార్ కో ఆప్షన్ సభ్యులు నుశ్రత్ సుల్తానా షరీప్ ఇంజనీర్ శ్రీరాములు మేనేజర్ శ్రీనివాస స్వామి జెఏఓ మయూరి టిపిఎస్ రాధాకృష్ణా రెడ్డి సీ.అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, వార్డు అధికారులు సిబ్బంది పాల్గొన్నరు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు నశించాలి

**నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్**
**భారీ ర్యాలీ, నిరసన చేపట్టిన కార్మికులు**
**ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి**




నాంపల్లి,ఫిబ్రవరి,16(ప్రజా జ్యోతి):కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు నశించాలనీ ,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం దేశ వ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీసు నుండి అంబేద్కర్ చౌరస్తా బస్టాండ్ అంగడి బజార్ పురవీధుల్లో సిఐటియు ఆధ్వర్యంలో ఆశ, వివోఏలు, గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, మధ్యాహ్న భోజన అన్ని రంగాల కార్మికులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. భారతదేశం వెలిగిపోతుంది. అచ్చేదిన్ ఆగయా విశ్వ గురువు ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమీ ఒరగలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 200 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అది నీటి మూటగానే మిగిలిపోయిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ల పరం చేస్తుందని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలలో 100% వాటాలను తెగ నమ్ముతున్నది. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నది. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని అన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని ,సమ్మె హక్కును కాలరాస్తుందని, పీఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన సూచనలను పాటించే పరిస్థితిలో లేదని ,నూతనంగా 12 గంటలు పని విధానం తీసుకురావడానికి కుట్ర చేస్తుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని కనీస వేతన చట్టాలను అమలు చేయాలని వెంటనే ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి వివోఏ గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి సమస్యలు పరిష్కరించాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు భవననిర్మాణ కార్మికులకు పెండింగ్లో ఉన్న క్లెయిమ్లను పెండింగ్లో ఉన్న కార్డులను వెంటనే ఇవ్వాలని ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, ఎదుళ్ళ కవిత, జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, సిర్ర మమత, సునీత, రజిత, అరుణ, నీలిమ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి పల్లేటి హరికృష్ణ, వెంకటయ్య, రవి, మరియమ్మ, అరుణ, ఎల్లయ్య, వివో ఏల సంఘం మండల కార్యదర్శి పరహణ, తదితరులు పాల్గొన్నారు.

---

## తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్గా సంకేపల్లి సుధీర్ రెడ్డి



తిరుమలగిరి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలానికి చెందిన సంకేపల్లి సుధీర్ రెడ్డిని తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా సంకేపల్లి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీనాయకులు సుధీర్ రెడ్డికి తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ తిరుమలగిరి చౌరస్తాలో బాణ సంచాలు కాల్చి ఆనందం వ్యక్తపరిచారు

---



## నియమ నిబంధనలు పక్కన పెట్టి పెట్రోల్ బంకు నిర్మాణం

**జాతీయ రహదారిని ఆనుకొని ఆక్రమించి నిర్మాణ పనులు**
**జాతీయ రహదారి రూల్స్ భేఖాతర్**

మోతె ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి): నియమ నిబంధనలు పాటించకుండా వీధి విధానాలు పక్కనపెట్టి తన ఇష్టానుసారంగా పెట్రోల్ బంకు నిర్మాణం జాతీయ రహదారికి ఆనుకొని నిర్మిస్తున్న సంఘటన సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని హుస్సేన్ బాద్ గ్రామ శివారులో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్ళగా సూర్యాపేట - ఖమ్మం జాతీయ రహదారి ఎన్ హెచ్9 365 బిబి అనుకుని నూతనంగా నిర్మిస్తున్న హెచ్ పి పెట్రోల్ బంకును నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే.ఈ పెట్రోల్ బంకును జాతీయ రహదారి హద్దు రోడ్డు దాటి డిజైనర్ ని తలపించే విధంగా నిర్మాస్తుండటంతో రాత్రివేళ కార్లు,టూవీలర్లు వాహనదారులు, ఆ ప్రాంతంలో ప్రమాదాలకు గురి కావడం గమనార్హం. ఇలా కట్టడం వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని పలుమార్లు చెప్పినప్పటికీ విషయాన్ని పెడ చెవిన పెట్టి అసభ్యకర పదజాలంతో వ్యవహరించి అధికారులతో మాట్లాడుకుంటానని ధీమాతో చెప్తున్నాడని వాహనదారులు వివరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



---



## కేంద్రంలో మూడోసారి మోడీ విజయం తథ్యం

**కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి పాపారావు.**
**సమావేశానికి హాజరైన బిజెపి నాయకులు, కార్యకర్తలు.**

ఆలేరు, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): దేశంలో ప్రజలు కేంద్రంలో మూడోసారి మోడీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పార్లమెంటు ప్రభారి పెద్దలు, రాష్ట్ర కార్యదర్శి పాపారావు అన్నారు. త్వరలో రానున్న పార్లమెంటు ఎన్నికలలో భాగంగా బిజెపి పార్టీ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి తెచ్చేందుకు బిజెపి పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలేరు పట్టణంలో పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి పార్లమెంటరీ ప్రభాస్ యోజన కార్యక్రమం స్థానిక కేజీఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాపారావు మాట్లాడుతూ దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రపంచవ్యాప్తంగా దేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చిన ప్రధాని మోడీ మూడోసారి ప్రధానిగా ఎన్నుకునేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రపంచంలో మూడు ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దిన నరేంద్ర మోడీ మనకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఆయన విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, అసెంబ్లీ ప్రభారి వరుణ్ వందే, జిల్లా ఉపాధ్యక్షుడు ముట్కూరి అశోక్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, వివిధ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

## గ్రామీణ భారత్ బంద్కు ఉపాధ్యాయుల సంపూర్ణ మద్దతు

మునుగోడు ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె మరియు గ్రామీణ భారత్ బంద్ కు ఉపాధ్యాయుల సంపూర్ణ మద్దతు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ ఈరోజు మునుగోడు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల పులిపలుపుల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు నందు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం జరిగింది.భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

దీనిలో భాగంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు కె రత్నయ్య మరియు గేర నర్సింహా మాట్లాడుతూ ఈరోజు జరుగుతున్న సార్వత్రిక సమ్మె గ్రామీణ బందుకు ఉపాధ్యాయుల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రభుత్వం ఇప్పటికైనా డిమాండ్స్ ని పరిశీలించి పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు.

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు హామీ చట్టం చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, ప్రభుత్వ ఉద్యోగ- ఉపాధ్యాయులకు ఆదాయ పన్ను పరిమితిని ఐదు లక్షలకు పెంచాలని, సి.పి.ఎస్ విధానం రద్దు చేయాలని,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం వర్తింపజేయాలని, కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామ్య విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఈ సమ్మె న్యాయబద్ధమైందని , సమ్మెకు ఉపాధ్యాయుల మద్దతు తెలుపుతున్నామని సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సి.పి.ఎస్ కు కారణమైన పి.ఎఫ్. ఆర్డీ.ఎ బిల్లును రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయ మరియు కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని వారు కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య,కల్లూరి స్వామి, గోరంట్ల సుధాకర్,చంద్రం, రామ్మూర్తి,శంకర్ రెడ్డి,సత్తిరెడ్డి,రవీందర్,లలిత,ఉష,లూర్దుమేరి, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.



# రాజపేటలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

రాజాపేట, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మె ను గ్రామీణ బంధ్ ను రాజపేట మండలం లోని సి. ఐ. టి. యు సంఘం తరుపున మిషన్ భగీరథ యూనియన్ , మరియు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ మరియు స్కూల్ స్వీపర్స్ యునియన్ మరియు పశుమిత్ర యూనియన్ సంఘాలు రాస్తారోకో నిర్వహించి సమ్మెను జయప్రదం చేసారు.

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న మాట్లాడుతూ.

కనీస వేతనం కల్పించాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ,కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను పెంచాలన్నారు . ఐ.సి.డి.ఎస్ను సంస్థాగతంను చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు కల్పించాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఐఎస్ఐ, పి. ఎఫ్ కల్పించాలని, కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఐసిడియస్ నీ నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని నిధులలో కోత విదుస్తున్నదని విమర్శించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి కార్మికులకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తున్నదని ఎనిమిది గంటల పని విదానంను పన్నెండు గంటలకు వెసులుబాటు కల్పిస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేశారని తెలియజేశారు.మోడీ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్, నిత్యావసర ధరలు రోజు రోజుకు పెంచుతూ పేదలపై భారాలు మోపుతూ నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మె ను గ్రామీణ బంద్ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలు పాల్గొని సమ్మెను జయప్రదం చేయడం జరిగింది. సమ్మెలో భాగంగా పసుమిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వడ్లకొండ వరలక్ష్మి,మిషన్ భగీరథ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సంపత్,అంగన్వాడీ యూనియన్ నాయకులు భూలక్ష్మి, శోభ,గౌరమ్మ,సరిత,మిషన్ భగీరథ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్, స్కూల్ స్వీపర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి



మఠంపల్లి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి: పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ ప్రయత్నిస్తున్నదని,దాన్ని ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్ మియా అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక గ్రామీణ బంద్ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కార్పొరేట్ పరం చేస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆరోపించారు.2014 స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర కల్పించడం లేదని అన్నారు.భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ ఎజెండాను ముందుకు తీసుకుపోతుందని విమర్శించారు. దేశసంపదను స్వదేశీ విదేశీ దోపిడీదారులకు అప్పచెబుతుందన్నారు.నిత్యావసర వస్తువుల ధరలను,నిరుద్యోగ సమస్యను అదుపు చేయలేకపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పున్నయ్య,సిపిఎం మండల కార్యదర్శి బాలు నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పాండు నాయక్, అంగన్వాడి కార్యకర్తలు రాజ్యలక్ష్మి,మంజుల, కార్మికులు ఇంటి రవి,మైసయ్య,సంతోష్,నాగుల్ మీరా,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి ఎంపీడీవోగా స్వర్ణ కుమారి బాధ్యతల స్వీకరణ



నాంపల్లి,ఫిబ్రవరి,16((ప్రజాజ్యోతి):మండల నూతన మండల ప్రజా పరిషత్ అధికారిగా మేరీ స్వర్ణ కుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఉత్తర్వులు మేరకు సిద్దిపేట పరిధి నుంచి నాంపల్లికి బదిలీ పై వచ్చారు. నాంపల్లిలో పనిచేసిన మండల ప్రజా పరిషత్ అధికారి శేష కుమార్ సూర్యపేట జిల్లాకు బదిలీపై వెళ్లినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల అధికారులు, పత్రికా విలేకరులు యువజన సంఘాలు మండల అభివృద్ధిపై సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది నూతన ఎంపీడీవోను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# పారిశ్రామిక సమ్మె- గ్రామీణ భారత్ బంద్ విజయవంతం



తిరుమలగిరి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మతోన్మాద,కార్పొరేట్ అనుకూల విధానాలకు తిరుమలగిరి మండల కేంద్రంలో బంధు నిర్వహించారుఈ సందర్భంగ , సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్ , జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కడెం లింగయ్య,, ఎం సిపిఐయు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దశాబ్ద కాలం పూర్తవుతుంది. ఈ పది ఏళ్ల కాలంలోపచ్చిమతోన్మాద,కార్పొరేట్ అనుకూల విధానాలతో పాలించింది. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ అమ్మి వేయడం, విచ్చలవిడిగా విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం తద్వారా అన్ని రంగాల్లో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను విచ్చలవిడిగా ప్రోత్సహించిందని వారు ఆరోపించారుభారత జాతీయ ఉద్యమ స్ఫూర్తిని దెబ్బతీస్తూ దేశ సంపదనంత అంబానీ, ఆదాని,మోదీలకు గుజరాత్ పెట్టుబడిదారులకు దోచిపెట్టింది. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలన్నీ దేశంలోని పేద ,బడుగు,బలహీన వర్గాల ప్రజలపై పన్నుల భారాన్ని పెంచేవే. ప్రజల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేవే. విద్య, వైద్యం,ఉపాధి అవకాశాలను కొల్లగొట్టేవే. ప్రజల మధ్య సౌభ్రాతృత్వాన్ని సోదర భావాన్ని దెబ్బ తీసిందనీ వారు అన్నారు,వైశ్యామ్యాలను పెంచేవే. అందులో భాగంగానే రైతాంగ వ్యతిరేక మూడు చట్టాలు, 44 లేబర్ కోడ్స్ ను నాలుగు కోడ్స్ గా కుదించడం, సిఏఏ,ఎన్.ఆర్.సి తీసుకురావడం, నూతన జాతీయ విద్యా విధానం 2020 బలవంతంగా రుద్దడం తద్వారా వీటి ద్వారా కార్పొరేట్లకు గులాంగిరి చేయడానికి తహతహలాడుతున్నారనీ. వీరి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడకుండా ప్రజల మధ్య మతోన్మాదాన్ని పెంచి, పోషించి పాసిస్టర్శలకుపూనుకుంటుంది.ప్రధానంగా నేడు దేశ రైతాంగం రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం హామీలు ఇచ్చిన వాటికోసం పోరాడుతున్నారు. కనీస మద్దతు ధరకు చట్టాన్ని చేయమని అడుగుతున్నారు. లఖింపూర్ కేరి లో రైతులపై పాశవికంగా కార్లు ఎక్కించి చంపిన కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కొడుకు ఆశిష్ మిశ్రా పై చట్టరీత్యా చర్యలు తీసుకోమని కోరుతున్నారు. రైతాంగ ఉద్యమంలో అమరులైన 750 రైతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇవన్నీ గతంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి మరి అమలు చేస్తామని మాట ఇచ్చి ఆచరణలో మోసం చేశాడనీ చెప్పారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి తీపురాల శ్రీకాంత్, పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల సుధాకర్, అశోక్, బోండ్ల వెంకన్న, ఎక్కుబాలు, జెంపాల మల్లయ్య, న్ మల్లయ్య, ఎల్లంల కొమరయ్య, కోమిరెల్లి,తదితరులు పాల్గొన్నారు

## ఆక్రమంగా ఓ ఇంట్లో ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత

**140 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత**



కోదాడ రూరల్ ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) : 140 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన కోదాడ మండల పరిధిలోని నెమలిపురి కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం నెమలిపురి కాలనీలో చింతా రెడ్డి కోటిరెడ్డి అనే వ్యక్తి పాత ఇంట్లో సుల్తానీ రాంబాబు అనే వ్యక్తి 3 అక్రమంగా 350 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై అనిల్ రెడ్డి తన సిబ్బందితో దాడులు చేయగా ప్రజా పంపిణీ బియ్యం కలిగి ఉండగా స్వాధీన చేసుకుని సుమారు 140 క్వింటాల వేసిన బియ్యం ఉన్నట్లు తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## కారు ఢీకొని మహిళ మృతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16, ((ప్రజాజ్యోతి): మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి అద్దంకి-నార్కట్ పల్లి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొని దామరచర్ల మండల కేంద్రానికి చెందిన జోరిగే కోటేశ్వరి (45) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు రోడ్డు దాటుతుండగా మిర్యాలగూడ నుండి ఆంధ్ర వైపు వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని మరణోత్తర పరీక్షల కోసం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు.

# బైక్‌ను ఢీకొన్న తుఫాన్ వాహనం వ్యక్తికి గాయాలు

చింతపల్లి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) బైక్ ని తుఫాన్ వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయిన సంఘటన చింతపల్లి మండలంలోని చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అందుగుల గ్రామానికి చెందిన బైకని పెద్దయ్య కుర్మేడు గ్రామంలో ఓ పంక్షన్ కి హాజరయి తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ కు వెళ్తున్న తుఫాన్ వాహనం ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో బైక్ మీద ఉన్న బైకని పెద్దయ్య కు తీవ్ర గాయాలు కావడంతో మాల్ లో ఉన్న పీపుల్స్ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఎస్.ఐ యాదయ్య తెలిపారు.



# గ్రామీణ భారత్ బంద్, సమ్మె విజయవంతం




రాజాపేట, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) : బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా శుక్రవారం నాడు జరిగిన గ్రామీణ భారత్ బంద్, సమ్మె రాజపేట మండలంలో ప్రజలందరూ పాల్గొని సంపూర్ణంగా విజయవంతం చేశారు. రాజపేట వివేకానంద విగ్రహం నుండి బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణ పురవీధుల గుండా ప్రదర్శన నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం, ఏఐటీసీ మండల కార్యదర్శి మూలపోషయ ,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలని అన్నారు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని అన్నారు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రివర్గం నుండి తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలని అన్నారు 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అన్నారు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెన్షన్ 10000 రూపాయలు అందరికీ ఇవ్వాలని అన్నారు ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నష్టం చేసే విధానాలు తీసుకొస్తుందని అన్నారు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరింపచేసి 200 రోజులకు పెంచాలని రోజుకు 800 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు దయ్యాల సిద్దులు ఐఎఫ్టియు నాయకులు బుగ్గ నరసింహులు నాయకులు ఎమ్మె బాలరాజ్ కోయ బాబు సిఐటియు నాయకులు మహేష్ ,రాజ్యం సిద్ది లింగం, బాల్ది శ్రీశైలం, జూకంటి చంద్రయ్య, కాకర్ల మల్లేష్ ,పుప్పాల మల్లేష్ ,దోమల పాండు, బచ్చలి నర్సింహులు ,ఎర్ర గోకుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## రాజపేట హరిజనవాడ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రమైన రాజాపేట లోని హరిజనవాడ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. కరుణకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు డి. మంగమ్మ ,ఎ.భాస్కర్ న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. స్వపరిపాలన దినోత్సవం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా నీల స్పందన, కలెక్టర్ గా ఎర్రగోకుల విక్రమార్జున, డీఈవోగా గొల్లెన కావ్య, ఎంఈఓ గా మాదోతు శ్రీ చైతన్య ఉపాధ్యాయులుగా సుశాంత్, హర్షవర్ధన్ తేజ,సాయి దీక్షిత్, రామ్ చరణ్, భరత్, ఉదయ్, పూజ,వీరేంద్ర,విజయ్,ప్రవళిక,అఖిలాష్, సంజయ్, వినయార్జున, శ్రీ నేహ, ఐశ్వర్య, శ్రావ్య, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల ప్రతిభ పట్ల ప్రధానోపాధ్యాయురాలు కరుణాకుమారి ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. సంతోషం వ్యక్తం చేశారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ ఐ కే సత్యనారాయణ గౌడుకు సన్మానం

తిరుమలగిరి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె.సత్యనారాయణ గౌడ్ను మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువా కప్పి సన్మానించారు స్వచ్ఛందంగా ప్రజా సేవ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులకు ఎస్సై కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మా రెడ్డి కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ యాదవ్ మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్ ఐతా శ్రీనివాస్ గిరి గౌడ్ గణేష్ లక్ష్మణ్ బన్నరి నరసయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

## హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

కంబాల శ్రీనివాస్




సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బందు,సమ్మెలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం ధర్మభిక్షం భవన్ వద్ద అఖిల భారత రైతు సంఘం,ఎఐఎస్ఎఫ్,ఏఐటియుసి,సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్,ఏఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్,సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటవలసిన అవసరం వుందని అన్నారు.హిట్ అండ్ రన్ చట్టం తీసుకుని రావడం వలన వాహన ప్రమాదాలలో డ్రైవర్ కు పదిలక్షల రూపాయల జరిమానా తో పాటు ఏడు సంవత్సరాల కారాగార శిక్షను అమలుచేసే చట్టాలను తక్షణమే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని,రైతులకు పసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామి పథకాన్ని విస్తరించి రోజుకు 800/-కూలి అందించాలని,పని రోజులను 200 రోజులకు పెంచాలని అన్నారు.స్వామి నాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని,ప్రజా పంపిణీ వ్యవస్థ ను విస్తరించి 14 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని,ధరల పెరుగుదలను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,2013 భూ సేకరణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని,అందరికి గృహ వసతి కల్పించాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకురాలు అనంతుల మల్లీశ్వరి,హెచ్ పిసి ఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్లు మరియు వర్కర్లు,ఎఐకెఎస్,ఎఐవైఎఫ్,ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా రథసప్తమి పూజ

హుజూర్ నగర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): పట్టణం లోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. స్వామివారికి ప్రాతః కాలార్చన అనంతరం 11 సార్లు ఆదిత్య హృదయ పారాయణం చేశారు. గులాబీ పూలతో సూర్యభగవానుడికి సహస్రనామాలు పఠించారు. విష్ణు,లక్ష్మి, రామానుజ అష్టోత్తరాలతో పూజ చేసి తిరుపావై సేవాకాలని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. సహజ



సిద్ధమైన కట్టెల పొయ్యిపై బియ్యాన్ని ఉడికించి పాయసం తయారు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు నరసింహాచార్యులు, స్థానాచార్యులు దామోదరచార్యులు, సిబ్బంది శ్రీనివాస్, సీత, మహిళలు కొత్త కళావతి, గరె భారతమ్మ, వంకాయల పద్మ, వెన్న పద్మ, శివకుమారి, ఈశ్వరమ్మ, సరోజనమ్మ, భక్తులు అశోక్, కోట సూర్య ప్రకాష్ రావు, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీ కొట్టిన కారు ఇద్దరు మృతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి ): అతివేగం.. నిర్లక్ష్యం రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది... మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు బైపాస్ రోడ్డు వద్ద అద్దంకి- నార్కట్ పల్లి రహదారి పై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రుద్రాక్షి రాంబాబు (38), మద్దెల శ్రీను (30) లు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నందిపాడు వద్ద బైపాస్ రోడ్డులో ఓ వైన్స్ లో పనిచేస్తున్న మృతులు విధులు ముగించుకొని రాత్రి ఇంటికి బైక్ పై వెళుతుండగా హైదరాబాద్ నుండి ఒంగోలు వైపు వెళుతున్న కారు అతివేగంగా బైకును వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే చనిపోయారు. సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## తుర్కపల్లి నూతన ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



తుర్కపల్లి మండలం, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి ): తుర్కపల్లి మండలానికి నూతనంగా ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన తక్యుద్దీన్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన తుర్కపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు నల్ల బాలకృష్ణ,ఈ కార్యక్రమంలో నల్ల శ్రీకాంత్, నాగరాజు పాల్గొన్నారు.

## భార్య మృతికి కారణమైన కేసులో.. నిందితుడికి 6సంవత్సరాల శిక్ష ఖరారు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16, ( ప్రజా జ్యోతి ): శారీరక మానసిక వేధింపులతో భార్య మృతికి కారణమైన భర్తపై నేరం రుజువు కావడంతో శుక్రవారం 5వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జి.వేణు నిందితుడికి ఆరు సంవత్సరాల జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గంధం మణెమ్మ ను ఆమె భర్త గంధం బాల సైదులు ఇతరులతో అక్రమ సంబంధం ఉందంటూ శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేయటంతో 2016 డిసెంబర్ 29వ తారీఖున మణెమ్మ కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులు భర్త బాల సైదులపై ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్ ఐ కే శ్రీకాంత్ కేసు నమోదు చేశారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో శిక్షలు ఖరారు చేస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. నిందితుడికి శిక్ష పడటంలో పి పి ఎం మనోహర్ రెడ్డి, లైజన్ అధికారి సైదులు, కోర్ట్ కానిస్టేబుల్ కిషన్ సహకరించినట్లు తెలిపారు.

## సిసి రోడ్లు శంకుస్థాపన



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం....

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి

మండల పరిధిలోని హుస్నేనాబాద్ గ్రామంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో శుక్రవారం ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్ నుండి ఎనిమిది లక్షల వ్యయంతో సీసీ రోడ్ల మంజూరు చేసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, హుస్నేన్ బాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మరబోయిన లింగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆరే విద్యాసాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు కుందూరు వీరభద్రారెడ్డి, వల్లాల సైదులు, నాగిరెడ్డి హనుమారెడ్డి, ఆరే ఆంధ్ర రెడ్డి,కందిమల్ల సురేందర్ రెడ్డి, రెబ్బ బిక్షం,కుందూరు ఉపేందర్ రెడ్డి,వెన్న వెంకట్ రెడ్డి, నంద్యాల మంజుల,నిమ్మరబోయిన గోపాల్, కొమ్ము వెంకన్న, కొమ్ము వెంకటరమణ, దోనేటి వెంకన్న, ఆరే లక్ష్మారెడ్డి, చర్లపల్లి వెంకన్న, దండుగుల వీరయ్య, మొగిలిచర్ల నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయ చైర్మన్గా అంకం వినోద్

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని అతిపురతన ప్రసిద్ధ దేవాలయం శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయ నూతన కమిటీని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్గా అంకం వినోద్ ధర్మకర్తలుగా మోటే మహేష్, చేరాల సుదీర్, వేశాల మురళి, కూరపాటి బాబు, జోగు బుచ్చిబాబు సకినాల నాగయ్య, గునిగంటి సుబాష్ గౌడ్, సైదగాని రాములు, బత్తుల బాలాజి, వంగూరి బాలకృష్ణ పెద్దల ముత్యాలు, పోనమోని కావ్య, గోశిక శివకుమార్, జినుకల కుమార్,శ్రీను, చెరుకు శ్రీకాంత్ గౌడ్, శ్రీకాంత్ బోడ సత్యనారాయణ, కర్నాం గణేష్, చేరాల మహేందర్ వెంకటేశం, కోట మహేందర్ రెడ్డి, చేరాం శ్రీకాంత్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటిని పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి కౌన్సిలర్ మోటే రజిత రాజు బోగ బానుమతి విష్ణ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అడుగంటిన జలాలు కరెంటు కోతలు ఎండిపోతున్న వరి పొలాలు

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి): ఒకపక్క అడుగంటిన జలాలు, మరోపక్క కరెంటు కోతలు, అప్పుచేసి పెట్టుబడులు పెట్టి పంటలు పండించి అప్పు తీర్చి లాభాలు చూస్తాం అనుకున్న రైతులకు కన్నీరే మిగిలింది ఇలాంటి సంఘటనలు ప్రతి గ్రామంలో జరుగుతున్నాయి. వివరాలలోకి వెళితే,పెన్ పహాడ్ మండల పరిధిలోని మాచవరం గ్రామానికి చెందిన రైతు దొంగరి అరవింద్ పది ఎకరాలలో వరిసాగు చేశారు.పంట ఏపుగా పెరిగింది.ఈ నెలాఖరు వరకు నీళ్ళు అందిస్తే పొలం అంతా పంట చేతికి వస్తుంది. కానీ సాగర్ నుంచి నీళ్లు రాకపోవడంతో పొలంలో భూమిపై పగుళ్లు ఏర్పడ్డాయి బోరు బావి కూడా అడుగంటి పోయింది. పంటను అలాగే వదిలేస్తే ఎండిపోయి పనికిరాకుండా పోతుందని ఆలోచించి బోలక సైదమ్మ అనే గొర్లకాపరికి గొర్లని మేపుకొనుటకు మేత కొరకు శుక్రవారం ఇచ్చినారు. మహాత్మా గాంధీ లిఫ్టు చివర గ్రామాలైన ధూపహాడ్, లింగాల, బొలిశెట్టి గూడెం, అగ్రహారం, మేడారం. బక్కయ్య గూడెం.పూర్తిగా పంటలు ఎండిపోతున్నాయి.శ్రీరామ్ సాగర్ కాలువల ద్వారా నీళు రాక చీదేళ్ళ,గాజుల మల్కాపురం, న్యూ బంజర హిల్స్, నూర్జహాన్ పేట, చెట్లముకుందాపురం, మాచారం, పెన్ పహాడ్, గ్రామాలతో పాటు మండలంలో వివిధ గ్రామాలలో బోరు బావులు చెరువులు ఒట్టిపోవడంతో రైతులంతా ఇలా హరిగోశ పడుతున్నారు వెయ్యిలలో పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరి పొలాలు చేతికందే దశలో ఎండిపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు.ఇంతటి తీవ్ర విపత్తును గత 10 సంవత్సరములలో చూడలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వందల ఎకరాలలో వరి పంట ఎండిపోతుంది.ప్రభుత్వ అధికారులువెంటనే స్పందించి రైతుల పంట నష్టాన్ని అంచనా వేసి రైతు సోదరులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

**దేవలమ్మ నాగారం పాఠశాలను సందర్శించిన టంగుటూరి ప్రకాశం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సభ్యులు**

**టంగుటూరి శ్రీరామ్**





చౌటుప్పల్ ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి ): విద్యార్థులు చదువులో రాణించి బంగారు భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని టంగుటూరి ప్రకాశం పంతులు మనవడు శ్రీరామ్ అన్నారు. శుక్రవారం దేవలమ్మ నాగారం జిల్లా పరిషత్ పాఠశాలను టంగుటూరి శ్రీరామ్, టంగుటూరి ప్రకాశం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ గ్రామ వాసి మోహన్ రావు లు సందర్శించారు.పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టంగుటూరి శ్రీరామ్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే ప్రణాళికబద్ధంగా ముందుకుపోవాలని సూచించారు.

ఆర్మీ మేజర్ జాహ్నవి మాట్లాడుతూ క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సాదించాలన్నారు. ఆడ పిల్లలందరూ ఆర్మీ,నావి,ఎయిర్ ఫోర్స్ లో చేరి,దేశానికి సేవలు అందించాలని కోరారు.అంతరం విద్యార్థులకు రో వాటర్ మిషన్, టంగుటూరి ప్రకాశం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ సతీమణి శర్మిష్ట లు రూ.15 వేల రెడ్ కార్పెట్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాడు గురవ రావు, శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకంతం జంగారెడ్డి,మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, బూడిద యుగంధర్ రెడ్డి ఎయిర్ ఫోర్స్ మాజీ జవాన్ రామ్ మోహన్ రెడ్డి ,డాక్టర్ పులకంటి మోహన్ రావు,రాధ కృష్ణ ,శివజ్యోతి,గీత రాణి,అనిల్ కుమార్ రెడ్డి,విజయ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుంది

**సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు**




గరిడేపల్లి ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి): కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సమస్యలు పరిస్కారం కావాలంటే నరేంద్రమోడీ ని గద్దె దించాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న, రైతాంగ, కార్మిక, ఉద్యోగ నిరంకుశ విధానాలు నశించాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోడీ నాయకత్వం లోని బిజెపి ని చిత్తు చిత్తు గా ఓడించాలని అన్నారు. కేంద్రం లోని నరేంద్రమోడీ ప్రభుత్వం నియంత లాగ పాలన చేస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను హరిస్తున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని ఢిల్లీ కి వెళ్లుచున్న రైతులను బారికేడ్లను అడ్డంగా పెట్టి, లాటీ ఛార్జి చేసి, ఎక్కడి కక్కడ నిర్భంధం కొనసాగిస్తూ ఢిల్లీకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ నిర్భందాలు పోయి మన హక్కులు కాపాడాలంటే బిజెపి ని గద్దె దించటం ఒక్కటే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెండెం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, సిఐటియు జిల్లా నాయకుడు షేక్ యాకుబ్,ఎఐటియుసి నాయకుడు త్రిపురం సుధాకర్ రెడ్డి,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కామళ్ళ నవీన్, రాయిని గూడెం మాజీ సర్పంచ్ రాసమళ్ళ రామస్వామి, మండల నాయకులు దోసపాటి భిక్షం, పఠాన్ మహబూబ్ అలీ, కోటేశ్వర్ రావు, ఎడ్ల ఆంజన్ రెడ్డి,పిఎన్ఎం జిల్లా నాయకుడు మైబెల్లి, పెండెం ముత్యాలు, రమేష్,అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామ పంచాయతీ వర్కర్స్, భవన నిర్మాణ కార్మికులు, కార్పెంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్గా ఎం.డి యూసఫ్



మిర్యాలగూడ,ఫిబ్రవరి 16,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ గా ఎండి. యూసఫ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన పూర్ణచందర్ రావు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా వెళ్లడం తో ఆయన స్థానంలో యూసుఫ్ వచ్చారు. యూసుఫ్ జిహెచ్ఎంసిలో డిప్యూటీ కమీషనర్ గా, ఇబ్రహీంపట్నం కమీషనర్ గా పనిచేస్తూ బదిలీల్లో భాగంగా మిర్యాలగూడ వచ్చారు. ఆయనకు ఎఇ ఆశీమ్ బాబా, రెవిన్యూ ఆఫీసర్ కళ్యాణి, అకౌంటెంట్ దేవి, పర్యావరణ ఇంజినర్ శ్వేత లు స్వాగతం పలికారు. మునిసిపల్ కమీషనర్ తో సహా మునిసిపల్ డి ఇ సాయి లక్ష్మి, ఏఇ ఆశిమ్ బాబాలు కూడ బదిలీ అయ్యారు.

# సీసీ రోడ్లు శంకుస్థాపన

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి**



కోదాడ టౌన్ ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి ): శుక్రవారం మండల పరిధిలోని పాలారం గ్రామంలో నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో 10 లక్షల వ్యయం సి సి రోడ్డు నిర్మాణ పనులను అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి ప్రారంభించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి రామకోటయ్య, మొక్క కాశి గౌడ్, బెల్లంకొండ పరశురాములు, మట్టపల్లి సైదులు, రెడ్డి మల్ల ఏడుకొండలు, గ్రామ కార్యదర్శి రజిత, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి బాలిక మృతి

**ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి):కాలుకు దెబ్బ తగిలిందని చికిత్స కోసం ఆసుపత్రి కి వచ్చిన బాలిక... ప్రాణాలే కోల్పోయింది.... ఆపరేషన్ చేయాలంటూ డాక్టర్ వేసిన ఇంజక్షన్ వికటించడం వలనే బాలిక మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు.... ఆస్పత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.... చివరకు పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సంఘటన శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం ఇరికిగూడెం గ్రామానికి చెందిన దాసరి ఎల్లయ్య జీవనోపాధి కోసం హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. ఇటీవల బంధువుల ఇంట్లో శుభకార్యం కోసం సొంత గ్రామానికి చేరుకున్న క్రమంలో ప్రమాదవశాత్తు కూతురు మీనాక్షి(9) కాలికి గాయం కావడంతో మంగళవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ సాయి శ్రీనివాస ఆర్తో కేర్ హాస్పటల్ కు వైద్యం కోసం వచ్చారు.డాక్టర్ అడ్మిట్ చేసుకుని చికిత్స నిర్వహించారు.పరీక్షల అనంతరం ఆపరేషన్ చేయాలంటూ వైద్యుడు ఇంజక్షన్ చేశారని, కొద్ది సేపటికే బాలిక అకస్మారస్థితిలోకి వెళ్లడంతో ఆందోళనకు గురైన డాక్టర్ హడావుడిగా బాలికను హైదరాబాదుకు తీసుకెళ్లాలని సూచించాడు.వెళుతుండగా..మార్గం మధ్యలో పరిస్థితి విషయమంగా మారడంతో మరో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.అక్కడి వైద్యులు పరీక్షించిన కొద్దిసేపటికి బాలిక మృతిచెందిందని తెలిపారు.అనంతరం బాలిక కుటుంబ సభ్యులు,బంధువులు మృతదేహంతో ముందుగా చికిత్స చేసిన మిర్యాలగూడ లోని సాయి శ్రీనివాస ఆర్తోకేర్ ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి ఆందోళనకారులు,వైద్యులతో చర్చించారు.మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

